ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127 Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం*

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక చిరునామాలు ద్వారా	పోస్టు ద్వారా	విదేశాలు ద్వారా
ఒక నెలకు	2–75	4–25	4–90
మూడు నెలలకు	11–00	18–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	35–50	28–50
సంవత్సరానికి	42–00	70–00	56–00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

స్త్రీలు, పురుషులు
ఆధునిక అభిరుచులకు తగ్గవిధంగా
వేలిరకం చీరలు, సూటింగ్స్
స్టాక్ కొంటారు.
DAYAL'S TILAK ROAD HYDERABAD
తిలక్ రోడ్, ఆబిడ్స్ కార్నర్, హైదరాబాద్
ఫోన్: 45975
(Khan & Sons)

సంపుటి : 10 సంచిక 200 * సికిందరాబాద్ 24—4—1970 శుక్రవారం * 6 పేజీలు : 12 పైసలు

రక్షణ సిబ్బందితోసహా కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పే కమిషన్

సుప్రీమ్‌కోర్టుమాజీన్యాయమూర్తి దయాళ్ అధ్యక్షతన నియామకం

సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

కేంద్రప్రభుత్వం తన సిబ్బంది అందరికోసం వేరు ఐదుగురు సభ్యులు గల పేకమిషన్ ను నియమించింది.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ రంజీర్ దయాళ్ ఈ కమిషన్‌కు అధ్యక్షులు.

మిగతా సభ్యుల పేర్లిని: డాక్టర్ నీహార్ రంజన్ రే ప్రొఫెసర్ ఎ.కె. దాస్‌గుప్తా, శ్రీ హెచ్.ఎన్. రే, డాక్టర్ వి ఆర్. పిళ్ళై.

శ్రీ హెచ్. ఎన్. రే ఈ కమిషన్‌కు కార్యదర్శి.

ఈ కమిషన్ రక్షణశాఖ సాయుధ సిబ్బందికి, కేంద్ర పౌర ప్రాంతాల సిబ్బందికికూడా వర్తిస్తుంది. జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా తాత్కాలిక సహాయంతో పాటు, వివిధ వివరాలను ఈ కమిషన్ సమగ్రంగా పరిశీలిస్తుంది.

రిటైర్‌మెంటు సౌకర్యాలు మరణానంతరం ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే సొమ్ము, అవసరాలకు తగిన కనీస వేతనం మున్నగు సమస్యలను కూడా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో నివేదికను సమర్పించాలని ప్రభుత్వం ఈ కమిషన్‌ను కోరింది.

మూడవ తరగతి శాశ్వత తరగతులకు చెందిన ఇతర కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఒక ఇంక్రిమెంటు సహాయం అందజేసే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం వేరుగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

రాష్ట్రపతి గిరికి భూటాన్ ప్రజల ఘనస్వాగతం

థింపు (భూటాన్) ఏప్రిల్ (పి టి ఐ)

భూటాన్‌లో నాలుగు రోజులపాటు అధికార పర్యటన జరిపే నిమిత్తం నేడు ఇక్కడకి వచ్చిన భారత రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి భూటాన్ రాజుతో "సన్నిహితంగా, నిర్మొహమాటంగా" 30 నిముషాలసేపు సంభాషణలు జరిపారు

భారతదేశంలో ప్రజాస్వామ్యం పని చేస్తున్నతీరును శ్రీ గిరి భూటాన్ రాజుకు వివరించారు. అభివృద్ధి సాధించటానికి ప్రజాస్వామ్యం అవసరమైతే ఆయన నొక్కి చెప్పారు

శ్రీ గిరి ఇక్కడకు చేరుకున్నప్పుడు వేలాదిమంది భూటాన్ ప్రజలు ఆయనకు ఘనస్వాగతి మిచ్చారు

సాంప్రదాయరీతిలో రంగు రింగుల దుస్తులను ధరించిన ప్రజానీకం రాష్ట్రపతిని దర్శించేందుకు అంతకు ముందు గంటలకొద్దీ నిరీక్షిస్తూ వేచి ఉన్నారు

రాష్ట్రపతి హెలికాప్టర్ నుండి పతీ సమేతంగా బయటికి రాగానే భూటాన్ ప్రజలు ఆనందోత్సాహాలతో ఉభయ దేశాల పతాకాలు నెగురవేసి, జయ జయ ధ్వానాలు చేసారు.

"ధర్నా" చేయడానికి ప్రాథమికోపాధ్యాయుల యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

యోగ్యులైన ప్రాథమిక ఉపాధ్యాయులకు వెంటనే సెలెక్షన్ గ్రేడు అమలు పరుచని పక్షంలో జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాల ముందు "ధర్నా" జరపేందుకు ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం నిర్ణయించినట్లు సంఘం కార్యదర్శి శ్రీ కె. జగన్నాథరావు నేడిక్కడ విలేకరులతో తెలియచేసారు

లోగడ ఈ సంఘం రాష్ట్ర విద్యాశాఖాధికారికి విజ్ఞప్తి చేయగా 25 శాతం పోటాపోటీ పరీక్షలు తగినంత మంది యోగ్యత గలవారికి సెలక్షన్ గ్రేడు 150 రూపాయల కనీస వేతనం నుండి 180 రూపాయలవరకు గల స్కేలు ఏప్రిల్ మొదటితేదీలోగా అమలు పరుచవలసిందని ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు పంపి ఉన్నారు

ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోవలసిందని జిల్లా అధికారులకు సంఘం విజ్ఞప్తి చేసింది.

కమ్యూనిస్టు ప్రమాదం దృష్ట్యా ఎన్నికల ఒడంబడికల యత్నం

ప్రతిపక్ష కాంగ్రెసు కార్యవర్గంలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (పి టి ఐ)

దేశానికి పొంచిఉన్న కమ్యూనిస్టు ప్రమాదం దృష్ట్యా అతివాద మితవాద పార్టీలతో ఎన్నికల ఒడంబడికలు కుదుర్చుకోవడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది

జనసంఘం, స్వతంత్రపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీలతో సంప్రతించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గంలోనే నిన్న పలువురు సభ్యులు సూచించారు.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు ఉపఎన్నికల పతిపాదనలను పరిశీలించడానికి పార్టీ కార్యవర్గం నిన్న సమావేశమైనది

ఆయా రాష్ట్రాల పరిస్థితులనుబట్టి అతివాద పార్టీలతోగాని మితవాద పార్టీలతోగాని ప్రాంతీయ స్థాయిలో ఒడంబడికలు కుదుర్చుకోవాలని కొందరు సూచించారు

కేవలం ఎన్నికలనే ప్రధానంగా పెట్టుకొని అవకాశవాద పార్టీగా తయారైనదన్న అప్రతిష్ట తెచ్చుకోవద్దని కొందరు హెచ్చరించారు.

ప్రాంతీయ అసమానత పరిశీలనకు ప్లానింగ్ కమిషన్ నిపుణుడు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

ఆంధ్ర, తెలంగాణా మధ్య ప్రాంతీయ అసమానతలను గురించి పరిశీలించడానికి గాను ప్లానింగ్ కమిషన్ త్వరలో ఒక నిపుణుడిని పంపిస్తుంది.

ఈనిపుణుడు ఏప్రిల్ నెలాఖరులోగాని, మే నెల ఆరంభంలోగాని ఇక్కడికి రాగలడని భావిస్తున్నారు.

వరంగల్ జిల్లాలో నక్సలైట్ పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 23 (పి టి ఐ)

వరంగల్ జిల్లా కరీంకొండ గుట్టపై మహమూదాబాద్ పోలీసువారు తమ నెల 20వ తేదీన ఒక నక్సలైట్‌ను అరెస్టు చేశారు. ఆయనవద్ద లైసెన్స్ లేని సింగిల్ బ్యారల్ మజిల్ లోడింగ్ తుపాకి పట్టుబడినది.

లెనిన్‌కు ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల శ్రద్ధాంజలి

మాస్కోలో రెండురోజులపాటు జరిగిన శతజయంతి సమావేశాలు సమాప్తం

మాస్కో, ఏప్రిల్ 23 (రాయిటర్)

లెనిన్ శతజయంతి సందర్భంగా రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన ఉత్సవ సభలు నిన్నరాత్రి సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ముగింపు ప్రసంగంతో సమాప్తమైనాయి.

"రష్యా జాతి నిర్మాత భావాలు ఆజరామరాలు" అ చంద్రార్కం ఉండగలవని" సోవియట్ ప్రధాని కోసిగిన్ ఉద్ఘాటించారు

క్రెమ్లిన్ భవనంలో జరిగిన ఈ మహా సభలో పాల్గొన్న 6 వేల మంది సోవియటు పార్టీ అధినేతలు, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల నాయకులు అనుత్సాహంగా చేసిన కరతాళ ధ్వనుల మధ్య "సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా మనమంతా ప్రపంచ వ్యాప్తంగా పోరాటాన్ని సాగించవలసి ఉన్నది"ని కోసిగిన్ ప్రకటించారు.

అంతకు కొద్ది నిమిషాలకితం రాకెట్ దళాల సైనికాధికారి, క్రెమ్లిన్ వాయు కవాతం ముందు, కమ్యూనిజాన్ని అధికారంలోకి తీసుకుని వచ్చిన మహాపురుషుడు లెనిన్ నిలువెత్తు పటంముందునుంచుని సోవియట్ సాయుధ బలాల మహోన్నతిమైన శక్తిని కొనియాడుతూ ఎటువంటి దురాక్రమణదారునైనా త్రిప్పి గొట్టగల సామర్థ్యం తమకున్నదని ప్రకటించారు.

ఈ ఉదయం సోవియటు నాయకులందరూ రెడ్ స్క్వేర్ దగ్గరికి వెళ్ళి లెనిన్ పాలరాతి సమాధిమీద పూలగుచ్ఛాన్ని ఉంచిన తిర్యాతి ఒక్క నిమిషం మౌనంగా నుంచున్నారు. లెనిన్ భౌతికకాయాన్ని ఇక్కడ భద్రంగా ఉంచారు. ప్రతిరోజూ వేలాది మంది రష్యాపౌరులు ఇక్కడికి యాత్రికులు పోతూవుంటారు.

నిన్న పగలు వేలాదిమంది రష్యా యువకులు దాదాపు ఒక గంటసేపు పెద్దఎత్తున ప్రదర్శన జరిపారు. క్రెమిన్‌లో నిన్న రాత్రి సరికాల భాణా సంచాలను పెద్దఎత్తున కాల్చడం భారీ స్థాయిలో సమారాధన, ఎర్రజండాలు పట్టణమంతా ఎగిరిడంతో ఉత్సవాలు అత్యుత్సాహాన్ని అందుకున్నాయి

రెండు రోజులపాటు క్రెమిన్‌లో జరిగిన సమావేశాలు మంగళవారం రోజున బ్రజ్‌నేవ్ ప్రసంగంతో ప్రారంభం అయినాయి. పాశ్చాత్య "సామ్రాజ్యవాద ప్రపంచాన్ని" మాస్కో శైలిన విధానాలను, క్రెమిన్ నాయకత్వంలో సైద్ధాంతిక విభేదాలు కలిగివున్న తదితర శత్రువర్గాలన్నింటినీ విమర్శిస్తూ లెనిన్ విధానాలను నిశ్చయించి కమ్యూనిస్టులందరూ ఒక్కటి కావాలని ఉద్బోధించారు

నేడు తిమముగింపు ప్రసంగంలో కోసిగిన్ "మన జీవితమంతా భూత, భవిష్యత్ సమాజాలు లెనిన్ భావాల జ్యోతిని ప్రకాశించాలవు. అందుకనే లెనిన్ సిద్ధాంతాలు అజరామరాలు అచంచలాలు అవి వర్ధిల్లుతాయి" అని ప్రకటించారు.

యుగోస్లావియా, చైనా అభిమాని అయిన అల్బేనియా తప్ప అన్నితూర్పు యూరోపు దేశాల కమ్యూనిస్టు అధినాయకులు ఒకరి తర్వాత ఒకరు వేదికమీదికి వచ్చి ప్రసంగించి వెళ్ళారు స్వేచ్ఛావాది అయిన యుగోస్లావియా పక్షాన పార్టీ కార్యవర్గంలోని సీనియరు నాయకుడు ఒకాయన పాల్గొన్నారు.

లెనిన్ సిద్ధాంతాలను వ్యాపారం విస్మరిస్తున్నారని తాన జాతీయ శతజయంతి ఉత్సవాలలో విమర్శించిన చైనా, అల్బేనియా దేశాలు ఈ సమావేశంలో పాల్గొనలేదు

మాస్కో ఉత్సవాలలోని ప్రధాన కార్యకర్తలు ప్రదర్శనలో ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు నికోలాయ్ సిరియాస్కా ప్రసంగం చిన్నపిల్లలనిని ఇవ్వబడింది. ఇంతేకాకుండా క్రెమిన్ నాయకత్వం అంగీకరించని, తన స్వేచ్ఛా విధానాన్ని రుమేనియా నాయకులు నొక్కి చెప్పారు. నిజమైన సైద్ధాంతిక పద్ధతులలో వివిధ దేశాల కమ్యూనిస్టు నాయకత్వాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించడానికి కృషి చెయ్యాలని రష్యా-చైనా విభేదాలను పరోక్షంగా చూపిస్తూ రుమేనియా నాయకుడు అభిప్రాయపడ్డారు.

అయితే ఉత్సవాలు అందరి మధ్య అత్యంత సామ్యైక్యతా సంధిభావం ఉన్నట్లే ప్రదర్శిస్తూ సమాప్తమైనాయి. చివరికి అన్ని దేశాల కమ్యూనిస్టు నాయకులూ చిరునవ్వు చిందిస్తూ వరుసగా నిలబడి ప్రపంచ సోవలిస్టు ఉద్యమాల "అంతర్జాతీయ"గీతాన్ని ఆలాపించారు.

నేడు చెన్నారెడ్డి నిరాహార దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 23 (పి. టి. ఐ)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా శ్రీ వి బి. రాజు ఎం. పి. ఇతర తెలంగాణ నాయకులు నిన్న ప్రారంభించిన 24 గంటల వంతులవారీ నిరాహారదీక్ష వేటి ఉదయం ముగించుకోగా నేడు మరొక 300 మంది ప్రత్యేక రాష్ట్రవాదుల రిందట జట్టు రిలే నిరాహారదీక్షకు ఉపక్రమించింది.

నేడు ప్రజాసమితి పిలుపునందుకొని 24 గంటల నిరశన దీక్షకు ఉపక్రమించిన వారిలో కాపల సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్లు అడ్వొకేటు ఇతర ప్రముఖులున్నారు. రెడ్డి సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం చెన్నారెడ్డి నిరశన దీక్షకు ఉపక్రమించుతారు.

నగరం వెలుపల తెలంగాణవాదులు ఏర్పరిచిన నిరశనదీక్షా శిబిరాలను పోలీసులు బలవంతంగా తొలగించి వేసినట్లు సమితి ప్రతినిధి తెలిపారు. తెలంగాణలోని అన్నిజిల్లాలలో పలుచోట్ల నిరశనదీక్షా శిబిరాలను ఏర్పరచారు.

వికారాబాద్‌లో ఆర్. టి. సి. బస్సు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్ ఏప్రిల్ 23

వికారాబాద్ పట్టణ సమీపంలో నిన్న ఒక ఆర్. టి. సి. బస్సుకు ఎవరో నిప్పంటించారు. బస్సు బాడీ సీటు పూర్తిగా దగ్ధమైపోయాయి ఇంతలో అగ్నిమాపకదళం హుటాహుటిన అక్కడికి వచ్చి మంటలను చల్లార్చి డీజిల్ టాంకు, టైరు చేసిన కు నష్టం లుకుండా కాపాడినది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

వంతులవారీ నిరాహారదీక్షలు జరుగుతున్న పందిరి సమీపంలో తెలంగాణా ఆందోళనకారులు మరో బస్సుపై రాళ్ళు విపరీతంగా బస్సుకు బాగా నష్టం వంభవించినది. వికారాబాద్ రైల్వే స్టేషన్ వద్ద మరో ఆర్. టి. సి. బస్సుపై కూడా రాళ్ళు విపరారు. పోలీసులు వచ్చి గుంపును చెదరగొట్టారు.

బెంగాల్ మాజీమంత్రి భట్టాచార్‌పై హత్యా యత్నం

జల్పాయ్‌గురి, ఏప్రిల్ 23 (యు.ఎన్.ఐ)

ఆర్.ఎస్.పి. నాయకుడు, బెంగాల్ మాజీ ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ భట్టాచార్‌జీ నిన్న సాయంత్రం బారాపల్ కు మార్ వద్ద బహిరంగ సభలో ప్రసంగించి వస్తుండగా ఆయనను హత్య చేయడానికి ప్రయత్నం జరిగినదని అదృష్టవశాత్తు ఆయన బ్రతికి బయట పడ్డారని ఇక్కడకు అధికారసమాచారం అందినది.

కొందరు జోతేదార్లు శ్రీ భట్టాచార్‌జీపై కాల్పులుజరపారని కొన్నిట్లో ఆయన తప్పించుకున్నారని, ఈ సందర్భంగా ఒక జోతేదార్‌ను అరెస్టు చేసారని తెలుస్తున్నది.

భట్టాచార్‌ను హత్యచేయడానికి జరిగిన యత్నాలకు బండేలూ అలిపూర్ దార్ లో నిన్న ఊరేగింపు జరిపారు.

ట్రినిడాడ్‌కు బ్రిటిష్ అమెరికా సాయుధ బలాల తరలింపు

నీగ్రోల ఉద్యమం అణచివేతకై ఆయుధ సహాయం

న్యూయార్క్, ఏప్రిల్ 23 (పిటిఐ)

ట్రినిడాడ్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నీగ్రోల ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో దానిని అణచివేయడంలో తోడ్పడేందుకై అమెరికా యుద్ధనౌకలు నిన్నరాత్రి బయలుదేరాయి ఆదేశంలోని అమెరికన్లను కాపాడడం తమ ఉద్దేశంగా అధికారులు పలుకుతున్నారు. అంతకు ముందే విమానాలలో ఆయుధాలను సరఫరా చేసారు

ఇరుగుపొరుగులలో ఉన్న బ్రిటిష్ కామన్వెల్త్ దేశాలైన జమైకా గుయానాలలోని బ్రిటిష్ సైన్యాలు ట్రినిడాడ్‌కు పంపబడ్డాయి

ట్రినిడాడ్ జనాభాలో 30 శాతం భారతీయులు మిగిలినవారు నీగ్రోలు కేనడియన్ బ్యాలట్లను, దేనుగు పరిశీలనలపై రాజకీయపక్షాల అమెరికన్లను వారికి చెందిన వస్తువులను భద్రతకు వ్యతిరేకంగా నీగ్రోలు లివచ్చినందుకు సాగిస్తున్నారు

ట్రినిడాడ్ ప్రధాని ఎరిక్ విలియమ్స్ అధ్యక్షత్వంలో నాలుగు కాబినెట్ అధికారులు ఉన్నారు

ట్రినిడాడ్ సైన్యంలోని అధిక భాగానికి నీగ్రోల ఉద్యమంపట్ల సానుభూతి ఉన్నదనీ, పోలీసు తిరుగుబాటు దళాలతో సైన్యంకూడా చేరితే తిరుగుబాటు దళాలు సైన్యం కూడా ఉన్నదని ట్రినిడాడ్ ప్రధాని విలియమ్స్ అన్నారు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ ప్రభుత్వానికి విధేయులు ఉన్నారు.

అమెరికా ఆయుధాల సరఫరా

త్రీవ్రసంక్షోభంలోనున్న నీగ్రోల ఉద్యమం పరిణమించడంతో ట్రినిడాడ్ ప్రభుత్వం అభ్యర్థనపై మరిత్తపాకులు శతఘ్నులు యుద్ధనౌకలు సామాగ్రిని విమానాలలో పంపినట్లు విదేశాంగ శాఖ అధికారులు నేడిక్కడ వెల్లడించారు

ఆయుధాల తరలింపు నిన్న రాత్రి జరిగినది లోగడ బ్రిటిష్ నుండి అందిన సెలిక్టరం శతఘ్నులకు ఉపక్రమించే సందర్భంలోనే సాధ్యమైన బాష్పవాయు గోళాలను కూడా అమెరికా సరఫరా చేసింది

వెనిజులా సైన్యాలతరలింపు

ప్రముఖ పరుగుబాటు పరిస్థితులు ట్రినిడాడ్ టొబాగో ప్రభుత్వానికి తోడ్పడడానికి పొరుగు దేశమైన వెనిజులా తిన్నవమానిని నౌకాబలాలలో అధికభాగాన్ని సరిహద్దులకు తరలించినట్లు

వెనిజులా అమెరికా పెట్రోల్ సైనికసహాయాన్ని తమ ప్రభుత్వం కోరిందని ట్రినిడాడ్ రాయబార కార్యాలయంలో నిన్న వెలడించారు

ట్రినిడాడ్ సైన్యంలోని 100 మంది నీగ్రో తిరుగుబాటు దారులతో పోలిసాన్ ప్రభుత్వ ఆయుధాగారంలోని ఆయుధాలలో అధిక భాగాన్ని వారు ఎత్తుకు పోయారనీ "మేము విన్నదు పరాయుధుల మైనందునే సహాయం కోరాము" అనీ ఆయన వివరించారు

బ్రిటిష్ బలాలుచేరుకొన్నటు ధ్రువపడని వార్తలు

తిమపూర్వపు వలస అయిన ట్రినిడాడ్‌లో బాగుగాప్ ద్వీపకల్ప ప్రాంతంలో బ్రిటిష్ సేనలు దిగినట్లు

(మిగతా 2వ పేజీలో)

రాష్ట్రపతి ఎన్నికలో నామినేషన్ తోసివేతపై వాదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (యుఎన్ఐ)

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు జరిగే ఎన్నికలలో ఒకవ్యక్తి ఒకే పదవికి ఇద్దరిపేర్లను ప్రతిపాదించడమో లేక సమర్థించడమో చేసినటయితే, అటువంటి నామినేషన్ పత్రాలను నిరాకరించడానికి రిటర్నింగ్ ఆఫీసర్‌కు అధికారం ఇస్తున్న నియమం రాజ్యాంగ సమ్మతంకాదనే వివరయంపై సుప్రీంకోర్టులో నేడు వాదోపవాదాలు జరిగాయి

రాష్ట్రపతి ఎన్నికకేసు సందర్భంగా ఉదయించిన కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన అంశాలను కోర్టు నేడు పరిశీలించింది.

1962 సంవత్సరపు రాష్ట్రపతి ఎన్నికల చట్టం తెలుగు నియమం 6, 2 రాజ్యాంగ సమ్మతమా కాదా అనే ప్రశ్న లేవదీశారు

దరఖాస్తుదారుల న్యాయవాది శ్రీ ఎస్ సి మలిక్ వాదాన్ని ప్రారంభిస్తూ చట్టసమ్మతం కాని నియమాలను అనుసరించి రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ పత్రాలను తోసివేసినప్పుడు ఆ నామినేషన్ దోషభూయిష్టమవుతాయని అన్నారు ఈ వాదానికి సమర్థనగా ఆయన 1961 సంవత్సరంలో కె. ఎస్ వెంకటరామన్ అండ్ సంస్థ మద్రాసు ప్రభుత్వానికి మద్దతివచ్చిన దావాలో సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్‌ను పేర్కొన్నారు.

నామినేషన్ పత్రం అక్రమంగా, తప్పుగా తోసివేసినప్పుడు ఎన్నిక ఫలితం మరో విధంగా ఉండవచ్చునని భావించడానికి నీలుంటుందనడాన్ని తాము కాదనడం లేదని, అయితే అటువంటి భావాన్ని ఖండించే వాదాన్ని ప్రతిపాదించవచ్చునని అన్నారు.

శ్రీ మలిక్ - తోసివేసిన నామినేషన్ ఎవరిది వేది ముఖ్యంకాదు అభ్యర్థి యాగిరాజ్ కాగిరి కావచ్చు

న్యాయమూర్తి శ్రీకృష్ణ: మా ముందు సాక్ష్యం ఉన్నదిగదా

దరఖాస్తుదారులలో మరొకరి న్యాయవాది శ్రీ హెచ్. సి శర్మ శ్రీ మలిక్ వాదాన్ని సమర్థించారు.

ఢిల్లీ సంఘటనలపై దర్యాప్తు కమిషన్‌గా అల్లాడి కుప్పుస్వామి

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

పార్లమెంటు ఎదుట పటేల్ చౌక్ వద్ద ఏప్రిల్ 6న జరిగిన సంఘటనలపట్ల దర్యాప్తు జరపడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామిని ఏకసభ్య కమిషన్‌గా నియమించినట్లు కేంద్ర దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ వి సి. శుక్లా నేడు లోక్ సభలో ప్రకటించారు.

పార్లమెంటు సభ్యులు ఇంకా తదితరులు ఎస్ ఎస్. పి. కార్యకర్తలపై పోలీసు అత్యాచారాలు జరుపడానికి కారకులైన వారిని శిక్షించాలని ఆరోపించిన సంఘటనలో గాయపడిన శ్రీ జార్జి ఫెర్నాండెజ్ కోరిన మీదట మంత్రి ప్రకటన చేశారు

న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి నాలుగు మాసాలలో కేంద్రప్రభుత్వానికి నివేదిక అందజేయాలి.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీకి విదేశాలనుండి బొగ్గు దిగుమతి ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఏప్రిల్ 23

విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి కావలసిన బొగ్గును విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన్నదని కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

దేశంలో లభించే బొగ్గు విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం వలన బొగ్గు ప్రయోజనాలను పరిశీలించి నిర్ణయం చేయనున్నదని అయన తెలిపారు.

తిరిగి చంద్రమండల యాత్రకు అపోలో 13 వ్యోమగాముల సంసిద్ధత

హూస్టన్, ఏప్రిల్ 23 (రాయిటర్)

అమెరికా అంతరిక్ష పరిశోధనల నిర్వాహకులు తమను తిరిగి చంద్రమండలానికి వెళ్ళమని అడిగే పక్షంలో తాను సిద్ధమేనని అపోలో 13 చంద్రమండల నౌకకు కమాండర్ కేప్సులో వెల్ అన్నారు అత్యంత ప్రమాదభరితమైన అపోలో 13 యాత్ర ముగించుకుని సురక్షితంగా భూమికితిరిగివచ్చిన అనంతరం తొలి పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అపోలో 13 సిబ్బంది (తమ ముగ్గురు) ధైర్యం ఏమాత్రం సడలలేదన్నారు,

వ్యవసాయరంగంలో దళారీలకుస్వస్తి చెప్పేశాసనానికై రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 పిటిఐ

ఒక పంచవర్షప్రణాళికలోగా అన్నిరకాల దళారులకు స్వస్తిచెప్పే లక్ష్యం పాలనపరమైన భూసంస్కరణలను అమలు జరపడానికి తగిన శాసనాలను రూపొందించే నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు సూచనలు కొన్ని సూత్రాలను కేంద్ర ప్రభుత్వం సూచించింది.

లోక్ సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి షిండే ఈ విషయం తెలియచేస్తూ వ్యవసాయోత్పత్తి పెంపుదలకు పాలకులు స్వీకరించే పద్ధతి అవరోధంగా ఉన్నదనీ, దీనికి స్వస్తి చెప్పాలనీ శ్రీ షిండే అన్నారు.

భూసంస్కరణలను సమర్థంగా అమలు జరుపడానికి ప్రాథమిక హక్కులు అవరోధం కాదని అయన అన్నారు.

శ్రీ ఉమానాథ్ ప్రశ్నకుసమాధానమిస్తూ భూసంస్కరణల అమలు విషయంలో సివిల్ కోర్టుల విచారణాధికారాన్ని రద్దుచేయాలనీ, ఆ సందర్భంలోఉత్పన్నమయే కేసుల విచారణను భూమితగాదాల ట్రిబ్యునల్స్‌కు అప్పగించాలని అట్టి ట్రిబ్యునళ్ళను అన్ని రాష్ట్రాలలో ఏర్పాటుచేయాలని కేంద్రం సూచించింది.

వేర్వేరు ప్రాంతాలలోని పరిస్థితులలో ఉన్న తేడాల వల్ల దేశమంతటికీ ఒకే శాసనం అమలు జరపడతి సాధ్యపడదని శ్రీ ఆర్. ఎస్ యాదవ్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ షిండే అన్నారు

గిరిజనుల నుండి భూములు గిరిజనేతరులకు బదిలీని నిరోధించాలని అయన అన్నారు.

పంచాంగం

శుక్రవారం, ఏప్రిల్ 24

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సరే చైత్ర బహుళ తదియ సాయంత్రం గం 7-13 నిల పంకు తదుపరి చవితి అనూరాధ సాయం త్రం గం 7-29 నిల పరుతుత్యాతజ్యేష్ఠ. వర్జ్యం రాత్రి గం 12-53 నిల నుండి గం. 1 25 నిల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొంత వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వాస్థ్యలేవన్ కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహవసతిలందు మార్పులకూ బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము

మధ్యాహ్న భోజం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాట్య, చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వాస్థ్యలేవన్ కూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- కిండబంగారములు స్టాకులు, షేర్ల దర హెచ్చును. మా నెలు, మా నెగింజలు, ప్రతి జనపనారి యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 24 ఏప్రిల్ 1970

వింత నడకల ప్రగతి

త్తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా, కోలాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఉపయెన్నికలో ద్రవిడ మున్నేట్ర కజగంవారు స్వతంత్ర పార్టీ అభ్యర్థిని బలపరచడానికి నిశ్చయించారు;- కజగమ్ పక్షాన పోటీచేసే అభ్యర్థిని ఎంపికచేయలేదు;- స్వతంత్ర పార్టీ కోరికను డి ఎమ్. కె. వాయకులు మన్నించారు;- బలాన్ని చీలదీయడం కంటె, ఉభయ పార్టీలూ కలిసి వ్యవహరించడం అవసరమని సాధక పరిణితులను అంచనావేసిన తరువాత డి ఎమ్. కె. వారు భావించారు.

కోలాచలం నియోజకవర్గంలో ప్రతిపక్ష కాంగ్రెస్‌కు గణనీయబలం ఉందని అంటున్నారు;- ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని సాధించడంకంటె, స్వతంత్రపార్టీ గెలవడం వాంఛనీయమని డి ఎమ్. కె. వాయకులకు తోచింది.

అది సాధక రాజకీయాల సమస్య;- కజగమ్‌వారి పాలసీని ఎవరూ ప్రశ్నించలేరు;- పార్టీకి సంబంధించిన నిర్ణయాలతో ఇతరులకు ప్రమేయం లేదు. కాని, జాతీయ రాజకీయాల రంగభూమిని అవహించిన మంచుతెర విషకమన్న విచిత్ర యథార్థాలను వాటి విజన్వరూపంలో తిలకించడానికి కజగమ్‌వారి నిర్ణయం ఉపయోగపడుతుంది.

ప్రచారం ఒకరకం;- ప్రవర్తన తీరు తెన్నులు ఇంకొకవిధంగా ఉంటాయి;- రెండు సమాంతర రేఖలవంటివి గమక, కలియడానికి అవకాశంలేదు;- పదవీ వ్యామోహితులు అనుసరించే విధానాలకు అవి తళుకు జలతారు అంచులవంటివి.

కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని డి ఎమ్. కె. వారు సమర్థిస్తున్నారు;- అది కజగమ్ పాలసీ;- పహకరించే హక్కు వారికి విందుగా ఉంది;- ఆక్షేపణకు తావులేదు.

ఐతే,- స్వతంత్రపార్టీ, జనసంఘం,- రెండూ అభ్యుదయ వ్యతిరేక పార్టీలని శ్రీమతి ఇందిరాగాంధీ పదేపదే దేశజనావళిని హెచ్చరించారు;- కోలాచలం ఉపయెన్నిక విషయాంతరం;- ఇక్కడ చిత్రించే సమస్యకూ దానికీ ఎటువంటి సంబంధమూ లేదు;- "అభ్యుదయం"- "అభ్యుదయ వ్యతిరేకత,"- అంటూ జరుగుతున్న ప్రచారం రంగుల పరిశీలనకు మాత్రమే పరిమితం;- నిర్వచనాలు సమయానుకూలంగా ఎలా మడతపడిపోతాయో, సమకాలీన రాజకీయాలను గమనించినకొలదీ విభ్రాంతి ఎక్కువవుతుంది;- అన్ని విలువలూ హరించిన వేళలో అభ్యుదయవాదం అంటే ఏమిటో చాలా సులభంగా తెలుసుకొనవచ్చును;- పాలసుల విధానాలన్నీ అభ్యుదయ కరమైనవి;- హింసాయుత చర్యలకూ, దౌర్జన్యానికీ పాల్పడి సంఘాన్ని రకరకాల యాతనలకు గురిచేసేవారు అభ్యుదయ పథగాములు.

తక్కినవారు అభ్యుదయ వ్యతిరేకులు.

తమ రాష్ట్రంలో స్వతంత్రపార్టీని అవసరమైన పరిణితులలో సమర్థించి, కలిసిమెలిసి పనిచేసినా, ఢిల్లీలో శ్రీమతి గాంధీ ప్రభుత్వంతో సహకరిస్తున్నారు గమక, కజగమ్‌వారు అభ్యుదయవాదులు;- ప్రధానికి ఎటువంటి సందేహమూ లేదు.

గుజరాత్‌లో శ్రీ హితేంద్ర దేశాయ్‌గారి ప్రభుత్వాన్ని కూలదోయడానికి ఆ రాష్ట్రం స్వతంత్రపార్టీవారు ప్రయత్నిస్తున్నారు గమక, వదరు మామ్యులు అభ్యుదయవాదులు.

ఒరిస్సాలో స్వతంత్రపార్టీ అధికారంలో ఉంది;- కూలిపోవడానికి అంగీకరించడంలేదు;- అందువేత అభ్యుదయ విరోధకులు;- అభ్యుదయ వాదాన్ని భౌగోళిక రాజకీయాల పరంగానూ, అధికార కాంగ్రెస్‌కు అందించే సహకార రీత్యానూ, అర్థం చేసుకోవాలి.

"స్వప్రయోజనాలకు భంగంరాని పరిధిలో, ఏదైనా ఎంతవరకూ సాధ్యమో వివేకంతో ఆలోచనచేసి, అవసరాలను గ్రహించి, తదనుగుణంగా నడుచుకునే కళాకారుడే రాజకీయ నాయకుడు"- అని ఒక పాశ్చాత్య మేధావి నిర్వచనం;- ఇవాళ మన వివిధ పార్టీలవారు అతని వయబోధను లలితకళగా ఆరాధిస్తున్నారు.

నక్సలైటుల పార్టీని కానసరీత్యా నిషేధించడానికి రాజ్యాంగపరంగా చక్కులున్నాయని వివరించిన శ్రీ చవాణ్‌గారికి మాజీ సహకారుల భరణాల విషయంలోనూ, ఐ. సి. ఎస్. ఆఫీసర్ల ప్రత్యేక హక్కుల ఉపసంహరణ విషయంలోనూ రాజ్యాంగం అంతగా ఆటంకముగా ఉండుందని అనలేదు;. కొన్ని వర్గాలవారికి ప్రత్యేక హక్కులుండడం, వాటిని తీసివేయవలసిన అగత్యం- అవి సమస్యలుకావు;- వివాదాల చట్రంలో పరిభ్రమించేవారి ఆలోచనలే అభ్యుదయాన్ని ప్రతిబింబిస్తాయని. వాటిని అమలు జరిపితే జనావళికి శ్రేయస్సు దానంతటదే లభిస్తుందనీ, భ్రాంతి కలిగించడం అభ్యుదయ సాధనకాదు

కేంద్ర ప్రభుత్వం తటపటాయింపు పాలసీనూ, బెంగాల్ వక లైటులు విజృంభించారు;- తమ జోలికి రావడం అంత సులభం కాదు;- కేంద్రానికి మార్క్సిస్టుల సహకారం కావాలి

ఉభయుల అంచనాలూ వక్రించాయి;- మొన్న బుధవారంనాడు కలకత్తాలోని రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో బాంబు పేలింది;- తీవ్రంగా పేలిందని వార్త;- భవనంలో ఒక భాగం గజగజలాడిందట;- ఐనా, భవనానికి అంతగా నష్టం జరగలేదు;- ఎవరూ గాయపడలేదు విధి కరుణించింది;- అంతవరకూ సంతోషించాలి.

మధ్యాహ్నం పన్నెండు గంటలసమయం;- జనసంచారం బహుళంగా ఉంటుంది;- పడిరేయి కాదు;- బాంబు పనిచేయడానికి ఎవరోగాని, పరాపరి భవనంలోపలకు యథేచ్ఛగా రాగలిగారు;- అటకాయించడానికి ఎవరూలేరు;- కాంచెంలో ప్రమాదం తప్పింది;- ప్రమాదం జరిగితే బాధ్యులెవరు ?- సెక్యూరిటీ ఏర్పాటులు అలా ఉన్నాయి;- మహానగరంలో అరాచకం తాండవిస్తున్నది;- ఐనా, పశ్చిమబంగాయికికూడా భద్రత లేదు.

బెంగాల్ గవర్నర్‌గారు యీ సంఘటన తరవాతనైనా, కఠినచర్యలు తీసుకుంటారని దేశం ఎదురుచూస్తున్నది

అదే రోజున ఢిల్లీలో అధికార కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో మాటాడుతూ, వక్సలైటుల హింసాకాండను, విధ్వంసక చర్యలను, నివారించడానికి అవసరమైన ప్రత్యేక శాసనంగురించి కేంద్రం గాఢంగా ఆలోచిస్తున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ సూచించారు;- చర్చ జరిగిందట;- వక్సలైటుల హింసాకాండను రాజకీయ ఉద్యమంగా పరిగణించాలా, లేక,- కేవలం శాంతి భద్రతల సమస్యగా భావించాలా,- అంటూ తర్కించారట. ఆర్థిక, సాంఘిక, రంగాలనుండి ఉదయించిన సమస్య అని కొందరూ, రాజకీయ ఉద్యమమేనని మరికొందరూ, తమ అభిప్రాయాలను వెలువరించారు.

చివరకు శ్రీమతి గాంధీగారు, "ఇది కేవలం శాంతి భద్రతల సమస్యగా భావించి, చర్య తీసుకోవాలి." అన్నారు;- అందరి సందేహాలూ తీరిపోయాయి.

యునైటెడ్ ఫ్రంటు అధికారంలో ఉన్న పదమూడు మాసాలలో బెంగాల్‌లో 766 సమ్మెలు, 137 లాకౌటులు జరిగాయి;- 166 కర్మాగారాలను మూసివేశారు;- ఐదులక్షల మంది నిరుద్యోగులయారు.

-అంతవరకూ అది ఆర్థిక సమస్య;- కనీ, ఏనీ యెరుగని పరిణామాన్ని తీసుకువచ్చిన దెవరు ? రాజకీయ నాయకులు కారా ? ప్రచండవాదులు అరాచకాన్ని పుష్టించడానికి కంకణం ధరించారు. దేనికొరకు ?- రాజకీయాలమండి ఆరికరంగంలో బీభత్సం ఉదయించింది;- అభ్యుదయ వాదం పేరిట ఉత్పాదకరంగం చిన్నాభిన్నమయింది;- వందలాది హత్యలు జరిగాయి;- ఐనా, శాంతి భద్రతల సమస్య మాత్రమేనని ప్రధాని ముద్రవేశారు;- అన్ని రాజకీయ ఉద్యమాలూ శాంతి భద్రతలకు అనుసంధించి ఉంటాయి.

నిర్వచనాలు మారవం;- పరిభాష పరికాదు;- ఒకే రాజకీయపక్షం ఏక సమయంలో అభ్యుదయ పార్టీగానూ, అభ్యుదయవ్యతిరేక పార్టీగానూ, చలామణి అవుతుంది;- విప్పాక్షిక పరిశీలన, నిర్వచనాలు వాటికి విభ్రాంతి అవసరమని పాలసులు భావించారు.

కొందరు చేసుకున్న ఒప్పందానికి అందరు బద్ధులుకారు

బెల్లంపలి గనికార్మికుల కేసులో హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 23

పారిశ్రామిక వివాదాల చట్టంక్రింద, అవసరమైన మినహాపారీలపరోక్షంలో కొంతమంది పాలు చేసుకునే ఒప్పందాలు రాజీ సంప్రదింపుల క్రింద కుదుర్చుకున్న ఒప్పందాలుగా భావించడానికి వీలులేదని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి ఈ నెల 8వ తేదీన ఇచ్చిన ఒక తీర్పులో పేర్కొన్నారు

సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సంస్థనీలో పనిచేస్తున్న శ్రీ కె మల్లయ్య మరో 23 మంది కార్మికులు బెల్లంపల్లి రిట్ పిటిషను మీద తీర్పు చెబుతూ న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.

సింగరేణి కాలరీస్ సంస్థకు కొత్తగూడెం, బెల్లంపల్లి అనే రెండుబొగ్గు పనులు జరుగుతున్నాయి రెండుబొగ్గు పనులు వేర్వేరు కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయి అదనపు కార్మికులను తొలగించవలసిన ఆవశ్యకత ఉన్నదని సంస్థనీవారు చేసిన అభ్యర్థనపై కార్మికులకూ, యజమానులకూ మధ్య తగాదా ఉత్పన్నమైంది

జూలై 17వ తేదీన ఒక సమావేశం జరిగింది సమావేశానికి రాష్ట్ర కార్మిక శాఖామంత్రి అధ్యక్షత వహించారు సంస్థనీ పక్షాన దానిమేనేజింగ్ డైరెక్టరు రెండు కార్మిక సంఘాల ప్రతినిధులూ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వాలు విఫలంకాగా కేంద్ర ప్రభుత్వ ప్రాంతీయ లేబరు కమిషనరు రాజీ సంప్రదింపులు ప్రారంభించారు. జూలై 18వ తేదీనుండి మినహా కార్యాలయంలోజరిగిన సమావేశానికి పిలుపు వెళ్ళినప్పటికీ ఎక్కువమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే బెల్లంపల్లి కార్మిక సంఘం హాజరు కాలేదు. కొత్తగూడెం కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొని ఒప్పందం కుదిర్చుకున్నారు

ఒప్పందాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లిలో నేల మీదఖాళీగా పనిచేస్తూ వుండిన పిటిషనర్లను భూగర్భంలో బొగ్గుకోత పనికి బదిలీ చేశారు. ఇందువల్ల తమ పని నిబంధనలలో మార్పువచ్చిందని, తాము పార్టీలుగా లేని ఒప్పందాన్ని పురస్కరించుకుని తమను బదిలీ చేయడానికి వీలు లేదని పిటిషనర్లు వాదించారు.

రాజీ సంప్రదింపులకు మెజారిటీ కార్మిక సంఘం హాజరుకానప్పుడు ఆ సంఘాన్ని, హాజరు అయినవిధంగా ప్రోత్సహించడం కిమ్మీలియేషను అధికారివిది. అని, ఎంత ప్రయత్నించినా హాజరుకానప్పుడు 12 (4) సెక్షను క్రింద రాజీసంప్రదింపులు విఫలమైనట్లు ప్రభుత్వానికి నివేదించాలని న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఒప్పందం పిటిషనర్లు మీద అమలు జరిపడానికి వీలులేదంటూ రిట్ పిటిషనను న్యాయస్థానం మంజూరు చేసింది.

వ్యవసాయేతర భూములపై పన్ను

రిట్ పిటిషన మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

1963 సంవత్సరపు వ్యవసాయేతర భూముల అసెస్మెంట్ నియమం క్రింద జారీచేసిన ఈ తీర్పులను విన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది

పన్ను విధించేముందు దరఖాస్తుదారులకు వారి వాదాన్ని చెప్పుకోనడానికి అవకాశం ఇవ్వలేదనే కారణాన న్యాయమూర్తులు రిట్ పిటిషనను ఆమోదించి ఈ తీర్పులను కొట్టివేశారు

ఈ తీర్పుల ప్రకారం వ్యవసాయేతర భూములను జనాభాగణాటి ఐదు వర్గాలుగానూ, ఉపయోగాన్నిబట్టి మరికొన్ని వర్గాలుగానూ పంచి పారిశ్రామిక సంస్థలకోసం ఉపయోగిస్తున్నారా నివాస గృహాలకోసం ఉపయోగిస్తున్నారా అనివిభజించారు. అదేవిధంగా వేర్వేరు చెట్లప్రకారం పన్నువిధించారు

అసలు ఇటువంటి చట్టంచేసే అధికారం రాష్ట్ర శాసనసభకు లేదని దరఖాస్తుదారులు వాదించారు. కాని న్యాయమూర్తులు రాష్ట్ర శాసనసభకు అధికారం వున్నదని అన్నారు. అయితే దరఖాస్తుదారుల కేసు విషయంలో ఈ తీర్పును వర్తింపజేయడం న్యాయంగా లేదని కోర్టుతీర్పు నిచ్చినది, అయితే మళ్ళీ చట్టసమ్మతంగా లెక్క వేసిపన్ను విధించవచ్చునని పేర్కొన్నది.

సైన్యానికి నాసిరకం ధాన్యం సరఫరా

కేంద్రనేరపరిశోధన సంస్థ దర్యాప్తుకై సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (యు ఎన్. ఐ)

ఒక ఢిల్లీసంస్థ రక్షణదళాలకు నాసిరకం ధాన్యాన్ని సరఫరా చేయడంపై కేంద్ర నేరపరిశోధనాసంస్థ దర్యాప్తు చేయించాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు కోరారు.

ఒక వ్యవస్థపరి ప్రశ్నపై చర్చ జరుగుతున్నప్పుడు ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. రక్షణ దళాలకు ధాన్యాన్ని సరఫరాచేసిన సంస్థలో భాగస్వామి అయిన శ్రీ భనిరామ్‌కు పలుగ్ సభలోని జనసంఘపక్షనేత శ్రీ కె ఎల్. గుప్తా సోదరుడవలిఅయిన పేరును ప్రస్తావించడం జరుగగా స్పీకర్ శ్రీ జి ఎస్. ధిల్లాన్ కొందరుసభ్యులు శ్రీ భనిరామ్‌పై చేసిన విమర్శలను రికార్డులనుండి తొలగించారు. పక్షనేతలు ఏమైనా ఆరోపణలను చేయదలచినప్పుడు వారి ప్రతులను తమకు, ఆరోపణలు ఎవరిపై చేస్తున్నారో వారికి ఇవ్వాలని స్పీకర్ సభ్యులకు గుర్తు చేశారు.

ఈ సంస్థపై సత్వరిత్య చర్య తీసుకోవాలని శ్రీ బుజన్ మల్ కుంభన్ లాల్ కోరగా ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే ఆ అంశాన్ని పరిశీలిస్తామన్నారు.

తొలుత శ్రీ జ్యోతిర్మయి బాసు తెచ్చిన ప్రశ్నకు శ్రీ షిండే సమాధానమిస్తూ గడిచిన మూడు సంవత్సరాలకుపైన ఆ సంస్థ రక్షణదళాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేసున్నదని. 1967 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ఆ సంస్థ సరఫరా చేసిన 962 టన్నుల పప్పుధాన్యాలు 118 టన్నుల బార్లీలో 118 టన్నుల పప్పు ధాన్యాలను 23 టన్నుల బార్లీని తిరస్కరించ్చామని వెల్లడించవలసి వచ్చిందని శ్రీ షిండే సూచించారు.

రక్షణదళాలకు వలసిన బియ్యం గోధుమను ఆహార కార్పొరేషన్ ద్వారా కొంటామని, ఈ కార్పొరేషన్ పప్పు ధాన్యాలను సరఫరా చేయలేనప్పుడు సాధారణ మార్కెట్ లో కొంటామని శ్రీ షిండే పేర్కొన్నారు. ఈ అంశాన్ని లేపు చర్చించాలని కొందరు సభ్యులు చేసిన సూచనను స్పీకర్ అంగీకరించలేదు.

రక్షణదళాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్న ఈ సంస్థపై కేంద్ర నేరపరిశోధన సంస్థ ద్వారా విచారణ జరిపిస్తామని ఆహారశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ హామీ ఇచ్చిన తర్వాత కాని సభ్యులు ఉపశమించలేదు. ఈ సంస్థపై విచారణను జరిపించేవిషయమై హోంమంత్రిత్వశాఖతో సంప్రతించుతానని శ్రీ జగజీవన్ రామ్ సూచించారు. అవసరమైతే న్యాయశాఖకూడ సంప్రతించుతామని ఆయన అన్నారు.

శ్రీ జ్యోతిర్మయి బాసు ఈ సంస్థ 52 లక్షల మేరకు సైన్యాన్ని ఆహార ధాన్యాల సరఫరాలో మోసగించినదని ఆరోపించారు.

ఈ యేడు 10 కోట్ల టన్నులదాకా ఆహార ధాన్యాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ప్రభుత్వానికి అందిన కడపటి అంచనాలను బట్టి, దేశంలో, 1970 వ సంవత్సరంలో, వేర్వేరు ఆహారధాన్యాల మొత్తం ఉత్పత్తి 10 కోట్ల టన్నుల స్థాయిని చేరుకోగలదని భావిస్తున్నారు ఆహారధాన్యాల సరఫరా స్థితి, దేశంలో వరుసగా మూడవ సంవత్సరం బాగా సంతృప్తికరంగా ఉన్నది. ఫలితంగా ఈ రంగంలో ఒడుదుడుకులు లేకుండా పరిస్థితి చాలా సాదుటబడింది.

కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ 1969-70 వార్షిక నివేదికలో ఈ వివరాలను పేర్కొన్నారు. వరుసగా రెండవ సంవత్సరంపాటు, దేశంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలలో నుంచి, పంపిణీ నిమిత్తం 60 లక్షల టన్నుల పైచిలుకు పేకరించడమయిందనీ ఆహారధాన్యాల దిగుమతులు 59 లక్షల టన్నులనుంచి 30 లక్షల టన్నులకు పడిపోయాయనీ, నివేదికలో ఉదహరించారు. 1968 సంవత్సరానికి ప్రభుత్వ అధీనంలో 39 లక్షల టన్నుల సరుకు నిలువ ఉండగా, 1969 సంవత్సరాంతానికి అది ఈ నిలవలు 44 లక్షల టన్నులకు పెరిగినట్లు కూడా పేర్కొన్నారు 1969 సంవత్సరం మొత్తం మీద, దేశంలో 62 లక్షల టన్నుల సరుకు పేకరించినట్లు తెలియజేశారు. ప్రభుత్వపరంగా జరిగిన కొనుగోళ్ళద్వారా ప్రజల వాడకానికి, అంతకు క్రితం సంవత్సరంలో కోటి పాలుగు లక్షల టన్నుల ఆహారధాన్యాలు విడుదల కాగా, 1969లో 96 లక్షల టన్నుల సరుకు మాత్రం పంపిణీ అయినట్లు కూడా ఈ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

నగరంలో ఇండ్లకు పాలు సరఫరా చేయడానికి పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 23

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో అధికాంశంలేని ఏజెంట్లు లేక వ్యక్తుల ద్వారా పాలకార్డులు వున్నవారికి వారి ఇండ్లకు పాల సీసాలు సరఫరాచేసే ప్రస్తుత పద్ధతి 1970 మే 1 నుంచి రద్దుచేయబడుతుందని హైదరాబాదు సెంట్రల్ డయరీఫాంటు మేనేజరు ఒక ప్రకటనలో తెలియజేసినట్లు సమాచార సమాచ్యోతి పాల ప్రాజెక్టుకు చెందిన పాలకార్డులు గల యజమానులకు బూత్ లనుంచి పాలసీసాలు సరఫరా చేయదలచిన ఏజెంట్లు వ్యక్తులు మే 1వ తేదీ నుంచి ఇండ్లకు పాలసీసాలు పంపిణీ చేయడానికి అనుమతి పొందుటకు పాంటు మేనేజరుకు గానీ సహాయక పాల సరఫరా అధికారికిగాని దరఖాస్తులు పెట్టుకోవాలి

ఇండ్లకు పాలసీసాలు సరఫరా చేయడానికి అనుమతిపొందిన ఏజెంట్లు లేక వ్యక్తులు వెంటనే సికింద్రాబాదులోని సెంట్రల్ డయరీ పాంటు మేనేజరు ఆఫీసులో రూ. 100 లు జమాచేయాలి. నిబంధనలకు లోబడి పాలకార్డు యజమాని ఇంటికే పాలు సరఫరా చేయడానికి ఏజెంటు వ్యక్తి పాలసీసాకి ఒక రూపాయకు మించి వసూలు చేయరాదు.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో పాలు తగ్గిన పంపిణీ చేయడానికి అనుమతిపొందిన ఏజెంటు లేక వ్యక్తి ప్రతిబుధ్రోనుంచి సరఫరమిళలో 100 పాలసీసాలు ఇవ్వబడుతాయి

ఇండ్లకు పాలుసరఫరాచేసేవిధంలోను వ్యక్తిగత పాలకార్డులుగల యజమానులకు మధ్యలో వాదివీల లెక్కల వివరాలలో సమాచార సమాచ్యోతి పాల ప్రాజెక్టుశాఖ ఎవిధమైన బాధ్యతకూడా వహించదు పాలకార్డుని నిరోధించడానికి ఈపద్ధతి ప్రవేశపెట్టబడింది. ఇండ్లకు పాలు సరఫరాచేయడానికి పర్మిటుపొందిన ఏజెంటు వ్యక్తి పాలను కలిపివేసినట్లయితే, అతనిపై తగిన చర్య తీసుకొనడానికి నివేదికదారులు అవిపయోగాన్ని పాటు మేనేజరుకుగాని లేక సహాయక పాలసరఫరా అధికారికి గాని తెలుపవలసిందిని కోరడం జరుగుతున్నది. ఈవివరాలలో 71381 నెంబరుకు టెలిఫోనుచేయవచ్చు.

జనవాక్యం

మర్రల్‌లో హైస్కూల్ ఆవశ్యకత

ఆర్యా,

హైదరాబాద్ జిల్లా పరిగి తాలూకాలోని మర్రల్ గ్రామంలో తొమ్మిదవ తరగతి వరకు మాత్రమే ఉండడంవల్ల పైతరగతులు చదువుకోదలచిన విద్యార్థులు హైస్కూల్స్ ఉన్న ఇతరప్రాంతాలకు వెళ్ళవలసివస్తున్నది. గ్రామంలోని పాఠశాలలో తొమ్మిదవ తరగతి పూర్తి చేసిన బిడి విద్యార్థులు దూరప్రాంతాలకు వెళి చదువుకునే ఆర్థిక స్థోమతలేక అంతటితోనే తమ చదువులకు స్వస్తి చెప్పుకుంటున్నారు

కాబట్టి మర్రల్ గ్రామంలో ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి తొమ్మిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని విద్యాశాఖాధికారులకు, జిల్లాపరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డి. జంగయ్య

మర్రల్.

వనపర్తి సైడ్ రోడ్డు దుస్థితి

ఆర్యా,

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి నుండి వనపర్తి సేవన్‌కు పోయేరోడ్డు ఏమాత్రం ప్రయాణయోగ్యంగా లేదు ఈ రోడ్డును మరమ్మతులు లేక ఎత్తుపల్లాలతోను, గుంటలతోను ఉండడంవల్ల వాహనాలకు నష్టం కలుగుతున్నవి వనపర్తి నుండి వనపర్తిరోడ్డును 12 మైళ్ళ దూరం. వనపర్తి, వయవనపర్తిరోడ్డు నుండిపోవు బస్సులు. వనపర్తినుండి కొల్లాపూర్, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్డుమీదుగా పోయే బస్సులలోని ప్రయాణీకులకు రోడ్డు బాగాలేనందున ఇబ్బందులు కల్గడమే కాకుండా బస్సులు కూడా ఎన్నోమారుమధ్యలో చెడిపోతున్నాయి. రోడ్డు సరిగాలేనందున అరగంటలోపోయేబస్సు గంటసేపు పడుతున్నది.

కాబట్టి వనపర్తినుండి వనపర్తి రోడ్డుమీదుగా పోయే మార్గంలో కలరోడ్డును తారు డాంబర్ రోడ్డుగా అభివృద్ధి చేసి ప్రయాణీకులకు సౌకర్యం కలుగచేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పి. హనుమంతుగౌడ్

పెద్దమందడి

వనపర్తి తాలూకా

పోచంపాడు కాలనీ దుస్థితి

ఆర్యా,

పోచంపాడు ప్రాజెక్టులోని దూద్‌గామ్ కాలనీ ఉద్యోగులకు కేటాయించిన ఇండ్లలో వసతులు సరిగాలేవు కాలనీ మొత్తానికిగాను మూడుకుళాయిలు మాత్రమే ఉన్నాయి అవికూడా సరిగా పని చేయకపోవడం మంచినీటికి అటకాటపడవలసివస్తున్నది. కాలనీలో అధిక సంఖ్యలో గృహవసతి కల్పించడంతోపాటు పది మంచినీటి బావులు త్రవ్వించినట్లయితే కాలనీ వాసులకు నీటి సమస్య ఉండేదికాదు.

కాలనీ ఉద్యోగులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికిగాను కార్పొరేట్ బస్సులు ఆపుచేయాలనీ, మంచినీటి సమస్య పరిష్కారానికిగాను కాలనీలో పది బావులు త్రవ్వించాలనీ సైఅధికారులకు మనవి చేస్తున్నాను.

డి. పెంటయ్య

పోచంపాడు.

బి. యస్సీ విద్యార్థుల సమస్యలు

ఆర్యా,

ఉస్మానియా బి. ఏ. బి. కాం. బి ఎస్. సి. పరీక్షలు ఇచ్చినవారని ఉత్తీర్ణులు చేయడానికి రివైజ్డ్ రూల్స్ ప్రకారం వారికి మూడు సంవత్సరాలలో వచ్చిన మార్కులను పరిశీలించి అవిసరుటున 36 శాతం వుంటే వారుఉత్తీర్ణులు కావడానికి యూనివర్సిటీ అధికారులు వీలు కల్పించారు. అయితే బి ఎస్. సి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు థియరీ ప్రాక్టికల్ పరీక్షలలో వచ్చిన మార్కులను మొత్తంగా మూడవసంవత్సరానికి విడివిడిగా పరిగణనలోకి తీసుకోవడంవల్లవారలో పెక్కుమంది పరీక్షలలో కృతార్థులు కాలేకపోయారు. థియరీ ప్రాక్టికల్ పరీక్షల మొత్తం మార్కులను పరిశీలించి వాటిని పాటు మార్కులను లెక్కకట్టివుంటే ఎక్కువమంది బి. ఎస్ సి విద్యార్థులు పరీక్షలలో కృతార్థులయ్యేవారు. ఇటీవల జరిగిన డిగ్రీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ముఖ్యంగా బి. ఎస్. సి. పరీక్ష అభ్యర్థులైన వారికి థియరీ ప్రాక్టికల్స్ పరీక్షలలో వచ్చే మార్కులను మొత్తంగా పరిగణలోకి తీసుకొని వారలో ఎక్కువమంది ఉత్తీర్ణులు కావడానికి అవకాశం కల్పించాలని యూనివర్సిటీ సైన్సు విద్యాభాగం అధికారులను కోరుతున్నాను

కావేటి సత్యనారాయణ

హైదరాబాద్.

రాష్ట్రంలో తూర్పు పాక్ నిర్వాసులకు పునరావాసం

హైదరాబాద్ ఏప్రిల్ 23

తూర్పు పాకిస్తాన్ నుంచి తాత్కాలిక శిబిరాలకు తరలివచ్చిన నిర్వాసుల కుటుంబాలలో 1969 డిసెంబరు ఆఖరు వరకు 3,4115 కుటుంబాలకు దండకారణ్య ప్రాజెక్టు ప్రాంతంతో సహా వివిధ రాష్ట్రాలలో వ్యవసాయం, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పునరావాసం కల్పించడం జరిగింది. మరో 5,715 కుటుంబాలు తూర్పు పాకిస్తాన్ లో తమ ఆస్తులను పటిష్టంగా త్రవ్వకాలలో అమ్మడం పంపాదించి సేకరిస్తారు. వీరితో కలుపుకొని ఇలా 39,830 కుటుంబాలకు పునరావాస సౌకర్యం కల్పించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటివరకు సుమారు 6,765 ఎకరాల భూమి సాగుకిందకు తీసుకొనివచ్చి పది నూతన గ్రామాలలో 960 కుటుంబాలకు పునరావాసం కల్పించారు ఈపది గ్రామాలలో పది ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పారు ఒక ఔషధాలయాన్ని నిర్మాణం అక్కడ సహకారం అందచేశారు. ఇంతేకాక క్రొత్తగా వచ్చిన 925 మంది నిర్వాసులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రామగుండంలో ఒక జవుళి మిల్లు నాపించడానికి మంజూరు లభించింది. అక్కడ 1 000 వసతి గృహాలు, మామగాల ఫ్యాక్టరీ భవనం నిర్మాణం పూర్తి అయింది. యంత్రాలు, ఇతర సామగ్రులు కొనడానికి వయత్నాలు జరుగుతున్నాయి. సుమారు 150 మంది నిర్వాసులు ఈ వసతివాడకు తరలిరావడం, 44 మంది నిర్వాసులకు శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. మరో 425 మంది నిర్వాసులు, కానిస్టేబుళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం నెల్లూరు, రాజమండ్రి, హైదరాబాదులలో పాఠశాల జవుళి మిల్లులకు రుణాలు ఇవ్వటం జరిగింది. ఈమిల్లుల యజమానులు అదివరకు నిధులు కేటాయించవలసిందిగా పార్లమెంటు అక్కడ సహాయపంపిణీకోరారు. ఈ సహాయం అందిన వెంటనే మరింతమంది నిర్వాసులకు ఇక్కడ ఉపాధి లభిస్తుంది.

అమెరికా సాయుధ బలాల తరలింపు

(1వ పేజీ తరువాయి)

తెలుస్తున్నది.

బార్డిడాప్ నుండి రెండు యుద్ధనౌకలలో సైనికులను విన్న పంపించారు

ట్రినిడాడ్ రాజధానిపోర్టు ఆఫ్ స్పెయిన్‌లో నిన్న పోలీసులు రెండుసార్లు ప్రజాసమూహాలపై కాల్పులు జరిపారు ప్రదర్శనలు పెద్ద సంఖ్యలో చెలరేగి విద్యాసంస్థ కార్య

సమృద్ధిగా నీరు

—ప్రతి సీజన్‌లోనూ అధిక పంటలకు

గౌతమ్ మోనోబ్లాక్ పంప్‌ను ఉపయోగించి సంవత్సరం పొడుగునా సమృద్ధిగా నీరు తోడుకోండి. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మైసూర్ లలో వినియోగంలోవున్న వేలాది పంపులు లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేశాయి. రైతులకు నీరసంపదలు సమకూర్చి పిటాయి నిధులు కూడా సంపదతో తులతూగేటట్లును గౌతమ్ మోనోబ్లాక్ పంపు వినియోగించినచో-

* అవరేటింగ్ వ్యయం చాలా తక్కువ
* సర్వీసులో కష్టము వుండదు
* దూళి, కిమికీటనాలనుంచి రక్షణ
* దేశవ్యాప్తంగా సర్వీసు సౌకర్యాలు

ఒక సంవత్సరానికి పూర్తి గ్యారంటీ

IGEM

గౌతమ్ ఎలెక్ట్రిక్ మోటార్స్
ప్రయివేట్ లిమిటెడ్
42 ఓఖా ఇండస్ట్రియల్ ఎస్టేట్ న్యూఢిల్లీ-20 ఫోన్: 742344.
మైసూర్ ఆంధ్రప్రదేశ్ లకు డిస్ట్రిబ్యూటర్స్:
మెసర్స్ లూమిలెక్ ప్రయివేట్ లిమిటెడ్.,
కీ-గీతి, ఫస్టు మెయిన్ రోడ్, గాంధీనగర్, బంగుళూరు-9.



ఎంతో సుఖకరంగా భద్రంగా ఉండుటకు మీ ఇండ్లను ఏసిసి సిమెంటుతో కట్టండి



నిప్పు, శీతోష్ణస్థితి, దొంగల దారినుండి సురక్షితంగా ఉండే ఇల్లు కలిగి యుండడము మహద్భాగ్యము. చివరికి, మీరు మీ కుటుంబ సమేతంగా ఇక్కడ సుఖంగా జీవించవచ్చును. సిమెంట్‌తో కట్టిన ఇల్లు తరతరాలు నిలిచి ఉంటుంది. దానిని శుభ్రము చేసుకోవడము సులభము; మరమ్మతులు ఉండవు: నేల చెమ్మగిల్లదు, పగులదు.

అందుచేత, మీ డబ్బు ఖర్చు పెట్టే దగ్గర వివేకంగా ఖర్చుచేసి, ఎంతో సౌఖ్యంగా, భద్రంగా ఉండే సిమెంటు ఇండ్లను కట్టుకోండి. దానికి ఏసిసి సిమెంటునే ఉపయోగించండి. 50 ఏళ్ళకు పైగా మొదటి రకము సిమెంటు అని పేరు గాంచినది.

మీ సిమెంటు అవసరములకు మీకు సమీపంలోనున్న ఏసిసి స్టాకిస్టును గాని, లేక, ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 66 ఏ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్, ను గాని సంప్రదించండి.

ద కాంట్రాక్ట్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66 ఏ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్, యొద్ద మీకు సాంకేతిక సహాయము ఉచితంగా లభిస్తుంది.

ACC
రైతుల మిత్రము

ది ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

CMI-9286

రైతులను గెంటివేయ యత్నిస్తే రక్తపాతం

జ్యోతిబాసు హెచ్చరిక

కలకత్తా, ఏప్రిల్ 23 (యు.ఎన్.ఐ.) పేద్య సమయాన అధికారంలో ఉండగా ఆక్రమించుకొన్న భూములను రైతులను గెంటి వేయడానికి ప్రభుత్వం కనక యత్నిస్తే పశ్చిమ బెంగాల్‌లో రక్తపాతం జరుగుతుందని మార్క్సిస్టు నాయకుడు జ్యోతిబాసు హెచ్చరించారు.

లెనిన్ శతజయంతి ఉత్సవసందర్భంగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

